www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా



# మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దాం

రెండేళ్ల పాలనపై ఇంటింటాం

ప్రచారం మీద రాప్తాడు నేతల సమావేశం

ఓటర్ వెరిఫికేషన్ కోసం ప్రతి ఇంటికి వెళ్లాలని నిర్ణయం

ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆదేశాల మేరకు కార్యచరణ సిద్ధం



**అనంతపురం,జూన్23.అక్షర టైమ్స్:–** రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు పార్టీ నేతలు రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన – ఇంటింటి ప్రచారం, ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించి సమావేశం నిర్వహించారు. అనంతపురం నగరంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఇందులో ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులంతా మరోసారి ప్రజలకు వద్దకు వెళ్లాలని అధిష్టానం ఆదేశించిందని ముఖ్య నేతలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక ప్రగతి నివేదికలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజులపాటు ఇంటింటికీ వెళ్లాలని.. ఈ ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారన్నారు. దీంతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పార్టీ సూచించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, తప్పులను సరిదిద్దేందుకు, బోగస్ ఓట్ల తొలగింపు కోసం ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఈ ప్రచార కార్యక్రమంపై మండలాల వారిగా ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుంటున్నట్టు నేతలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ పూటకో మాట రోజుకో సిద్ధాంతం

డిప్యూటీ సీఎం హోదా మరిచి మాట్లాడుతున్నారు..

జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే నీకు అనుభవమా..

రాష్ట్రంలో దౌర్భాగ్యకరమైన పాలన కొనసాగుతోంది..

వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్‌గౌడ్




**అనంతపురం,జూన్23.అక్షర టైమ్స్:–** డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పూటకో మాట.. రోజుకో సిద్ధాంతం కొనసాగిస్తునారని, రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ.. ప్రజలు, జనసేన నాయకులు కూడా పవన్ కళ్యాణ్ గురించి మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి పవన్ కళ్యాణ్ ఎక్కడ తిరుగుతున్నాడో.. ఏమి చేస్తున్నాడో కూడా అర్థం కాలేదన్నారు. గత మడు రోజుల క్రితం సినిమా షూటింగ్‌కు వచ్చినట్లు కాకినాడకు వచ్చాడు.. కనీసం జనసేన పార్టీ నాయకులకు కూడా ఆయన వచ్చింది తెలియదన్నారు. వచ్చాడు.. ప్రెస్‌మీట్‌లో కెమెరాలను చూసి సినిమా షూటింగ్ కెమెరాలు అనుకొని తాటతీస్తాం.. తోలుతీస్తాం.. అరచేతుల్లో రేఖలు లేకుండా చేస్తాం.. వైసీపీ గూండాల్లారా.. రౌడీల్లారా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేడయం, ఇదే కాకినాడలో జనసేనకి చెందిన ఎమ్మెల్యే పంతం నానాజి గతంలో వైసీపీ పార్టీ నాయకులు ఇంట్లో ఫంక్షన్ జరుగుతుంటే.. ఇలాగే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఆయనకు బట్టలు విప్పి కొట్టారన్నారు. ఇంత జరిగినా మళ్లీ వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైనటువంటి పదవిలో ఉంటూ.. సభ్యసమాజం తల దించుకునేలా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. 15 సంవత్సరాలుగా నువ్వు పార్టీ పెట్టి 5 జెండాలు మార్చి 10 సిద్ధాంతాలను మార్చుకొని, పక్క పార్టీ సంబంధించిన నాయకులు త్యాగం చేస్తే కానీ గెలవలేని నువ్వు.. నీకే అంత ఉంటే.. ఈ రాష్ట్రంలో చేయని తప్పుకి అక్రమంగా, అన్యాయంగా, 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, పార్టీ పెట్టినప్పటి నుండి ఈ రోజు వరకు కూడా మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని కుతంత్రాలు చేసినా.. రౌడీ.. లక్ష కోట్లు దోపిడీ అన్నా.. అన్ని తన గుండెల్లో అగ్ని జ్వాలగా రగిలిపోతున్నా.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి చిరునవ్వుతో ప్రజల కోసం నిలబడ్డ దమ్మున్న నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. అలాంటి నాయకుని బాటలో నడిచే మాకెంత పౌరుషం ఉండాలి.. మేమెంత రెచ్చిపోవాలో మీరు తేల్చుకోండి అని తెలియజేశారు. తప్పుడు వాగ్దాదాలు, తప్పుడు కేసులు పెడితే మేము బెదిరిపోతామా.. మీరు భయపెడితే మేము భయపడిపోవాలా.. అంటూ పవన్ కళ్యాణ్‌ను హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఒకరోజు కులం కావాలి అంటారు.. సనాతనే ధర్మం అంటారు.. చెరువేరా అంటారు.. రోజుకు ఒక మాట.. పూటకు ఒక సిద్ధాంతం అనే విధంగా ఉన్నారన్నారు. ఈ రెండేళ్లలో మీరు చేసిన పనులకు మీ పార్టీ నాయకులు, కార్యకర్తలే మిమ్మల్ని చీదరించుకుంటున్నారన్నారు. కృష్ణలంక పోలీసు స్టేషన్ పరిధిలో ఓ తల్లి పడుతున్న ఆవేధన కూడా పట్టకుండా నాయకులు ఉన్నారన్నారు. ఆ తల్లి తన కొడుకు శవాన్ని ఇవ్వండి... చంపేసింటే కనీసం బూడిద అయినా ఇవ్వండి అంటూ ఆ తల్లి పడుతున్న వేధన మీకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకుని కుమారుడు పోలీసులు పెడుతున్న చిత్రహింసలు తట్టుకోలేక చనిపోతే మేలు అంటూ ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రాష్ట్రంలో 80శాతం పోలీసు స్టేషన్‌లు ఇలాగే ఉన్నాయని తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు సీఎంగా, డిప్యూటీ సీఎంలుగా ఉంటే ఎంత.. పోతే ఎంత అని ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్‌ను అడిగితే.. నాకు సంబంధించినది కాదు.. నా పరిధికాదు.. నాకు దాని గురించి తెలియదు అంటూ.. జగన్‌మోహన్‌రెడ్డిని మాత్రం తిట్టేందుకు అనుభవం ఉందా అని ప్రశ్నించారు. అనుభనం లేనప్పుడు ఎందుకు ఇంత దిగుజారుడు రాజకీయాలు చేస్తున్నావు పవన్.. రాష్ట్రంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.. వాటిపై మాట్లాడకుండా ఎప్పుడూ చంద్రబాబు, లోకేష్‌లను పొగిడేందుకు మాత్రమే పని చేస్తున్నావని అర్థం అవుతుందన్నారు. భాధ్యతాయుతంగా పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇప్పటికైనా హామీల అమలు, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన దాతలు

నామాల శ్రీనివాసులు

అరుణ్ కుమార్




**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:–** పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల మున్సిపల్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు దాతలు నామాల శ్రీనివాసులు, అరుణ్ కుమార్ చేతుల మీదుగా విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాల హెడ్మాస్టర్ హేమంత్ బాబు ఈ పాఠశాల విద్యార్థుల సంఖ్యను 45 వరకు పెంచడం అభినందనీయ తగ్గ విషయమని తెలిపారు. గతంలో కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, నేడు సెలవుల్లో తన వంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలన్న ప్రచారం చేయగా, ఫలితంగా 45 మంది విద్యార్థులు చేరడం జరిగిందని తెలిపారు. ఇటువంటి ఉపాధ్యాయుల యొక్క కృషి అభినందనీయమని, ప్రభుత్వం కూడా ఈ పాఠశాల పట్ల మరింత చొరువ చూపాలని తెలిపారు. మామూలుగా ఉపాధ్యాయులు సంఖ్య తక్కువ ఉన్నచోట, వదిలి బదిలీల లో భాగంగా వేరే పాఠశాలకు వెళ్తారని, అలాంటిది హెడ్మాస్టర్ హేమంత్ బాబు అకుంఠితదీక్షతో, పట్టుదలతో, పట్టు వదలని విక్రమార్కుల్లా తన పాఠశాలను అత్యధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చడం, అతని శ్రమకు ఫలితమని తెలిపారు. ముస్ముందు మా సహాయ సహకారాలు మీ పాఠశాలకు ఉంటాయని వారు స్పష్టం చేశారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ హెడ్మాస్టర్ హేమంత్ బాబు కృషి, ప్రభుత్వ పాఠశాలల పట్ల తపన అభినందించ తగ్గ విషయమని వారు కొనియాడారు. అందుకే నాగమణి అనే మరో టీచర్ని పాఠశాలకు వేయడం జరిగిందని తెలిపారు.

# పైసలిస్తేనే పని..ఇది ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు

మద్యం మత్తులో విధులకు హాజరవుతున్నారన్న విమర్శలు

మహిళలును,వృద్ధులు ను

తీవ్ర ఇబ్బందులుకు గురి చేస్తున్న వీఆర్వోలు

ప్రతి పనికి ఓ రేటు ప్రభుత్వ సేవలను

బహిరంగంగా అమ్ముకుంటున్నారన్న ప్రజలు

ప్రజలను రాబందుల్లా పీక్కుతింటున్న విఆర్వోలు.?





**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:–** ధర్మవరం ఎమ్మార్వో కార్యాలయంలో కొందరు విఆర్వోలు ప్రజాసేవను పూర్తిగా పక్కనబెట్టి, లంచాల వసూళ్లనే ప్రధాన లక్ష్యంగా మార్చుకున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఆదాయ ధ్రువీకరణ పత్రం నుంచి భూ సంబంధిత ధ్రువపత్రాల వరకు, ప్రతి పనికి ఒక నిర్దిష్ట రేటు నిర్ణయించి, డబ్బు చెల్లించిన వారి ఫైళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, ఉద్యోగులు కొందరు మధ్యవర్తుల్లా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యాలయాలను ఆదాయ వనరులుగా మార్చుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పేదలు, రైతులు, వృద్ధులు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగినా పనులు జరగకపోగా, లంచం చెల్లించిన వారికి మాత్రం గంటల వ్యవధిలోనే సేవలు అందుతున్నాయని ఆరోపిస్తున్నారు. “లంచం ఇవ్వనిదే ఫైలు కదలదు, డబ్బు పెట్టనిదే సంతకం పడదు” అనే పరిస్థితి నెలకొన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటూ, అదే ప్రజలను రాబందుల్లా పీక్కుతింటున్న అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ధర్మవరం ఎమ్మార్వో కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవా కేంద్రాలుగా ఉండాలే గానీ, లంచాల దందాకు అడ్డాలుగా మారకూడదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.ప్రజాసేవ పేరుతో దోపిడీ సాగితే ప్రజా వ్యతిరేకత తుఫానుగా మారడం ఖాయం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ముదిగుబ్బ రైతులకు నాణ్యమైన విత్తన కాయలు పంపిణీ చేయాలి: సిపిఐ మండల కార్యదర్శి


చల్లా శ్రీనివాసులు

ఆర్ఎస్ తాండ రైతు సేవా కేంద్రంలో వేరుశనగ

విత్తన కాయలను పరిశీలించిన సిపిఐ నాయకులు

మండలానికి తగినంత విత్తన కాయలు

కేటాయించాలి: చల్లా శ్రీనివాసులు




**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:–** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని సిపిఐ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న వేరుశనగ విత్తన కాయలను మంగళవారం సిపిఐ నాయకులు పరిశీలించారు. మండలంలోని రామస్వామి నాయక్ తాండ గ్రామ రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉంచిన వేరుశనగ కాయలను పరిశీలించిన సిపిఐ మండల నాయకుడు చల్లా శ్రీనివాసులు, వాటిలో నాణ్యత లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రైతులకు అందించే విత్తనాలు పూర్తిస్థాయి నాణ్యతతో ఉండాలని, నాసిరకం విత్తనాల వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు రైతులకు నాసిరకం విత్తనాలనే సరఫరా చేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అతిపెద్ద మండలంగా పేరుగాంచిన ముదిగుబ్బలో 19 రైతు సేవా కేంద్రాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు కేవలం మూడు కేంద్రాలకు మాత్రమే విత్తన కాయలు సరఫరా చేయడం దురదృష్టకరమన్నారు. మిగిలిన కేంద్రాలకు విత్తనాలు అందకపోవడంతో రైతులు సకాలంలో పంట సాగు చేయలేకపోతున్నారని, అధిక ధరలకు బయట మార్కెట్‌లో విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత విత్తన కాయలను కేటాయించి, నాణ్యమైన విత్తనాలను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో మండల రైతులతో కలిసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తిప్పయ్య, ఈశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ,వైసీపీ వర్గాల పరస్పర దాడులు





**తాడిపత్రి,జూన్23.అక్షర టైమ్స్:–** పట్టణంలో పోలీసుల సాక్షిగా టీడీపీ, వైసీపీ వర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు.ఈ దాడుల్లో ప్రభుత్వ ఆసుపత్రి అద్దాలు, వైసీపీ నాయకులకు చెందిన వాహనాలు ధ్వంశం అయ్యాయి. అంతేకాకుండా ఇరువర్గాల చెందిన వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొందరిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం కు రిఫర్ చేశారు. గాయపడిన వారిలో కేశవరెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..

డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి,ముత్యాలప్ప



**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:–** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి, ముత్యాలప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం డిపో లో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏపీపీ టీడీ ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం ముందించిన ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వకుండా ఆర్టీసీ ద్వారానే నిర్వహించాలని, పినాకిల్ కంపెనీతో ఒప్పందాలు రద్దు చేయాలని, మూసివేసిన డిపోలను వెంటనే తెరిపించాలని, 11వ పి.ఆర్.సి.డి.ఏ అరియర్స్ను వెంటనే చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. శ్రీ శక్తి పథకం విజయవంతంగా నడవాలంటే వెంటనే నాలుగు వేలు కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలని, సర్క్యులర్ నెంబర్ 1/2019 అన్ని డిపోలలో తప్పనిసరిగా అమలు చేయాలని, ఆర్టీసీ ఉద్యోగులకు విలీనమునకు ముందు ఉన్న పాత పద్ధతిలో రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలని, పెండింగు డీఏలు ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, 12వ పి.ఆర్.సి కమిషన్ వేయాలని, ఆర్టీసీలోని అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆదినారాయణ, బి. నర్సింలు, జే.ముస్తఫా, గోపాల్, ప్రభాకర్, మల్లికార్జున తో పాటు అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాటు సారాయి తయారీదారులు అరెస్ట్ : ఎక్సైజ్ సీఐ చంద్రమణి





**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:–** పట్టణంలోని నాటు సారాయి తయారీదారులు, అక్రమ మద్యం అమ్మకాల దాడులపై అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. వారు మాట్లాడుతూ జరిపిన దాడులలో వేల్పుమడుగు క్రాస్ వద్ద ఈదుల ముష్టూరు కు చెందిన ఎస్.వెంకటేశులు అనే వ్యక్తి ను అరెస్ట్ చేసి, అతని నుంచి 08 మద్యం బాటిల్స్ ను స్వాదీనం చేసుకోవడమైనది అని తెలిపారు. అనంతరం కేసును నమోదు చేయడమైనది అని తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలు లో మద్యం సేవించు చుండగా ఇద్దరి పై కేసులు కట్టి చర్యలు తీసుకోవడమైనది అని తెలిపారు. ధర్మవరం రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు మాదక పదార్థాలు గురించి అవగాహన కలిగించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, చాంద్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి నిత్యావసరాలు అందజేత




**అనంతపురం,జూన్23.అక్షర టైమ్స్:–** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్, రమాదేవిల మనవరాలు చిరంజీవి రేయ పుట్టిందని ఆనందంతో నగర శివారులో ఉన్న 14 సంవత్సరాల బాలికకు శారీరకంగా మానసికంగా ఆరోగ్య పరిస్థితి బాగోలేదు.. వీరి పరిస్థితిని గమనించి.. మంగళవారం వారి కుటుంబానికి 42 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా నిర్మలమురళీ మాట్లాడుతూ.. అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు సహాయం చేయాలని కోరారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో పేదల కోసం బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తూ చేయిస్తూ వస్తున్నామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు ఏదో ఒక రూపంలో సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడ్డు క్రింద తాండలో సర్ ప్రత్యేక సర్వే నిర్వహణ ఓటు హక్కు పరిరక్షణకు అవగాహన

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా ప్రత్యేక సర్వే

## చినగాని నరసింహా యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఓటరు సర్వే



**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలం ఒడ్డు క్రింద తాండ పంచాయతీ పరిధిలోని 86వ బూత్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సర్వే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక సర్వే కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగి ప్రజలను కలుసుకుంటూ కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా అర్హత లేని వ్యక్తుల పేర్ల తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, పటిష్టంగా రూపొందించడమే ప్రత్యేక సర్వే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నంబర్-3 ఇన్‌చార్జి చినగాని నరసింహా యాదవ్, పంచాయతీ అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయకులు ఆవులప్ప నాయక్, గణే నాయక్, మోతీలాల్ నాయక్, బీఎల్‌వో రాధమ్మ, అంజన్ కుమార్, పార్టీ కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, పంచాయతీ బీఎల్‌వోలు పాల్గొన్నారు

# పూజారి తాండలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహణ

## ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

## పాల్గొన్న బీజేపీ నాయకులు,కార్యకర్తలు

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు



**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** ముదిగుబ్బ మండలంలోని పూజారి తాండ గ్రామంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ముదిగుబ్బ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ గారు పాల్గొని మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయవాద భావజాల పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చంద్రమోహన్, మర్తాడు చంద్ర, పెనుమోసి నాగేంద్ర, తావేరే నాయక్, రాఘవేంద్ర,పెనుమోసి చంద్ర, మురళి,తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయం

## బీజేపీ కిసాన్ మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగాలను స్మరించుకున్న బీజేపీ నాయకులు

## ముఖర్జీ చూపిన జాతీయవాద మార్గంలో నడవాలి

## బీజేపీ కిసాన్ మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు



**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలంలోని గ్రామాలు మరియు ప్రతి పోలింగ్ బూత్‌లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన విద్యావేత్త, న్యాయవాది, రాజకీయ నాయకుడని పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో తొలి పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా సేవలందించిన ఆయన, అనంతరం భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించి జాతీయవాద రాజకీయాలకు బాటలు వేశారని తెలిపారు. 33 ఏళ్ల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి విద్యా రంగంలో విశేష కీర్తి గడించారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన, నెహ్రూ-లియాఖత్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. జమ్మూ-కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రతిపత్తి విధానానికి వ్యతిరేకంగా పోరాడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, 1953 జూన్ 23న జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారని తెలిపారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటేష్, జానుగాని నాగభూషణ, పి.వి. శివకుమార్, ఆరువేటి గంగులప్ప, ఫణీంద్ర గౌడ్, ప్రసాద్, మొలకల సొమ్ము, మధుసూదన్, లక్ష్మీబాయి, రవణమ్మ, మౌలా బి, దేశ నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సానేవారిపల్లిలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం రైతులకు వేరుశెనగ కాయల పంపిణీ

## రైతుల సమస్యలపై చర్చించి సూచనలు అందించిన తుమ్మల మనోహర్






**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలంలోని సానేవారిపల్లి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు వేరుశెనగ కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి రైతులకు అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్స్ అసిస్టెంట్ పవన్ కుమార్, ముదిగుబ్బ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, గుత్త సూర్యనారాయణ, ఎంపీటీసీ మంజునాథ్, సానేవారిపల్లి గ్రామ అధ్యక్షుడు వెంకటనాయుడు, నబీ రసూల్, సురేంద్ర, రాము, బాబాజాన్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధర్మవరం పట్టణం 22వ వార్డులో బీజేపీలో భారీగా మహిళల చేరిక





## ప్రజా విశ్వాసంతో బీజేపీ బలోపేతం అవుతోంది - అభివృద్ధే బీజేపీ అజెండా

దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఎన్డీఏ లక్ష్యం: హరీష్ బాబు

**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణం 22వ వార్డు బీజేపీ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బిజెపి చేరిక కార్యక్రమంలో వార్డుకు చెందిన గాయత్రి, ఫరీదా, రాధాదేవి, వెంకటలక్ష్మి, సునీత, దీపరాణి, జమీరా, రామలక్ష్మి, సరోజమ్మ, తిమ్మక్క సహా పలువురు మహిళలు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్ బాబు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, జాతీయత, సుశాసనం మరియు ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న శక్తివంతమైన ఉద్యమమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సమర్థ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై గర్వంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కేంద్రంలో గత 12 సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్‌లో గత 2 సంవత్సరాలుగా ఎన్డీఏ ప్రభుత్వం అద్భుతమైన సుపరిపాలన అందిస్తున్నాయని హరీష్ బాబు తెలిపారు. గత సంవత్సరాల్లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయని అన్నారు. పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, రైతులకు భరోసా, మౌలిక వసతుల అభివృద్ధి, మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్య---ఇవే ఎన్డీఏ ప్రభుత్వాల ప్రధాన కార్యాచరణలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా దేశ అభివృద్ధి, రాష్ట్ర పురోగతి, ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ఆరోగ్య రంగంలో సేవల విస్తరణ, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు, నియోజకవర్గ సమస్యలపై వెంటనే స్పందించే సేవా ధోరణి---ఇవన్నీ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి అభివృద్ధి దృక్పథం, సేవా భావం, ప్రజలకు అందిస్తున్న పరిపాలనకు ఆకర్షితులై మహిళలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం ఆనందదాయకమని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో రోజురోజుకూ బీజేపీ బలోపేతం అవుతోందని, అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రజల విశ్వాసమే మా బలం. అభివృద్ధే మా అజెండా. సేవే మా సిద్ధాంతం అని హరీష్ బాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో బీజేపీని మరింత బలోపేతం చేసి ప్రజాసేవలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సీనియర్ నాయకులు శ్యామరావు, మైనార్టీమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నబిరసూల్, స్థానిక బీజేపీ నాయకులు శివశంకర్, యువమోర్చ జిల్లా కార్యదర్శి ప్రదీప్, బిల్లే రవి, మహేష్, చెన్న ఆదినారాయణ, సాకే రవికుమార్, జూటూరు వెంకటేష్, కొండమీదరాయుడు, మిర్యాల అంజి, కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలి తుమ్మల మనోహర్

## ముదిగుబ్బలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల మనోహర్





**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గౌరవనీయులు శ్రీ పరిటాల శ్రీరామ్ బాబు గారి సూచనల మేరకు ముదిగుబ్బ మండలంలోని ముదిగుబ్బ గ్రామంలో 59, 61 బూత్‌ల పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా అనర్హులైన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముదిగుబ్బ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే బూత్ స్థాయి అధికారులు, 59వ బూత్ ఏజెంట్ చికెన్ చంద్ర, 61వ బూత్ ఏజెంట్ అబ్దుల్ రజాక్, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# అధిక మార్కులు సాధించిన విద్యార్థుల కు నగదు పంపిణీ




**తాడిమర్రి,జూన్23.అక్షర టైమ్స్:-** 12 ఏళ్ల సుపరిపాలన, మరియు బలిదాన దివాస్ ను పురస్కరించుకుని మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వంచరు. ఈ సందర్భంగా 2025-26 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన.సృజన. తన్విక. అనూష విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. అనంతరం వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు దేవర రాము, నాయకులు గంగాధర్, పోతులయ్య, రామంజీ, ప్రధాన నోపాధ్యరాలు అరుణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు 12 ఏళ్ల సుపరిపాలన, మరియు బలిదాన దివాస్ ను పురస్కరించుకుని మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వంచరు. ఈ సందర్భంగా 2025-26 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. అనంతరం వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు దేవర రాము, నాయకులు గంగాధర్, పోతులయ్య, రామంజీ, ఏఛ్.ఎం.అరుణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చేనేత కుల వృత్తుల వారికి అధునాతన పరికరాలను అందించండి



**ధర్మవరం,జూన్23.అక్షర టైమ్స్:-** చేనేత కుల వృత్తుల వారికి 3.0 పథకం ద్వారా అధునాతన పరికరాలను పరిముట్రాలను అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన సహకార ఆర్థిక సంస్థ కార్యాలయం (బీసీ కార్పొరేషన్ స్టేట్ ఆఫీస్ )లో జి.ఎం.భీమ శంకర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ విషయమై చేనేత కార్మిక సంఘాల నాయకులు ,ఈ చేనేత రంగంలో పనిచేసే అనుభవజ్ఞులైన కార్మికులు తోను ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ జిల్లాల ఫెడరేషన్ల నాయకులు ,బిసి కార్పొరేషన్ ఉద్యోగులతో హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నుండి ఏపీ ప్రగతిశీల చేనేత కార్మిక సంఘం నాయకులు పోలా లక్ష్మీనారాయణ ,చిప్పల మార్కండేయులు పాల్గొని చేనేతలకు పవర్లూమ్స్ నుండి పోటీని తట్టుకొని నిలబడడానికి అధునాతనమైన ఎలక్ట్రానిక్ చిప్ జా కార్డులను , జాకార్డ్ లిఫ్టింగ్ మోటార్లను,అని మిషన్ యంత్రాలను ,బోట్లు చుట్టే యంత్రాలను, పట్టు వైడింగ్ మిషన్లను , ఇంకా తదితర అధునాతనమైన పరికరాలను పనిముట్లను అందించాలని సమావేశంలో బీసీ కార్పొరేషన్ జిఎం కి వివరించడం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఉద్యోగి వెంకటేష్ పాల్గొన్నారు .

# మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న వాసగిరి మణికంఠ



**గుంతకల్,జూన్23.అక్షర టైమ్స్:-** ప్రతినిధి గుమ్మనూరు హరి గుత్త రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామ్ చరణ్ యువశక్తి సభ్యుడు నిస్వార్థ జనసైనికుడు షేక్షావలి ఆత్మీయ పరామర్శ తన వంతు బాధ్యతగా రూ.5000 వేల రూపాయలు మెడిసిన్ ఖర్చులకు ఆర్థిక సహాయం చేస్తూ భవిష్యత్తులో జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి షేక్షావల్లికి ధైర్యంగా ఉండాలని చెప్పారు నీకు నేను మన జనసేన పార్టీ తోడుగా ఉంటుందని భయపడద్దని చెప్పారు అలాగేగుత్తి పట్టణంనిస్వార్థ జనసైనికుడు, కొణిదల పవన్ కళ్యాణ్ మరియు రామ్ చరణ్ వీరాభిమాని పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుగ్గా పాల్గొనే వ్యక్తి షేక్షావలి కొద్ది రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి చికిత్స తీసుకుంటున్న ఆయన్ను స్వగృహం కి వెళ్లి గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పరామర్శించి మెడికల్ ఖర్చులకు గాను ఐదు వేల రూపాయలు సాయం అందించి ధైర్యంగా ఉండాలని.మీకు అన్ని రకాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని షేక్షావలి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.అనంతరం గుత్తి పట్టణ, టమోటా స్ట్రీట్ లోని ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని గుంతకల్ ఎమ్మెల్యే జయరాం సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశుల,పాటిల్ సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, గోరంట్ల నాగయ్య రాయల్, వీర మహిళా కవిత, ధనంజయ,ఆముదాల రమేష్, తపిల వెంకటేశు, హరికృష్ణ, ఖాజా, శ్రీకాంత్, సయ్యద్ మరియు గుంతకల్ నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, సుంకర నాగరాజు, సుబ్బయ్య, ముద్దులాపురం ప్రసాద్, , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రతిభా ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి నావేద కి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



**బుక్కరాయసముద్రం,జూన్23.అక్షర టైమ్స్:-** ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తరిమల గిరి, జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు తరిమెల గిరి, రాచేపల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రతిభ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కుతూ ఇష్టానుసారంగా తను నివాసం ఉంటున్న ఇంటిని బడిగా మార్చి తరగతులు నిర్వహిస్తున్నారని, ఏమాత్రం కనీస సౌకర్యాలు లేకుండా ఇరుక గదులలో తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయల దండుకుంటూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలను అమ్ముకుంటూ, రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా కనీసం ఆడుకోవడానికి ఆట స్థలం కూడా లేని దుస్థితి, ఇలా ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నటువంటి ప్రతిభా పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ తాండ పంచాయతీలో ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమం

**ఓటు హక్కు పరిరక్షణకు ప్రజలకు అవగాహన కల్పించిన**

**టిడిపి నాయకులు సోమశేఖర్,వెంకటనారాయణ,హేమలత బాయి**



**ముదిగుబ్బ,జూన్23.అక్షర టైమ్స్:-** ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం ఆర్ఎస్ తాండ పంచాయతీలో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చూడటంతో పాటు, తప్పులు ఉన్న వివరాలను సరిచేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమశేఖర్, వెంకటనారాయణ, హేమలత బాయి బి యల్ ఓ అనిల్ నాయక్ పాల్గొని సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు.

## పెద్దపేట 4గురు అనాథ బాలికలకు దుస్తులు,నిత్యావసర సామగ్రి అందజేసి కేజీబీవీలో చేర్పించిన : సీఐ శ్రీనివాసులు





**యాడికి,జూన్23.అక్షర టైమ్స్:-** యాడికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మంగళవారం మానవత్వం చాటుకున్నారు. మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన 4గురు అనాథ బాలికలకు నూతన దుస్తులు, ఏడాది పాటు వారికి అవసరమైన ఇతర వస్తువులను స్వయంగా అందజేశారు. మండల కేంద్రంలోని కమలపాడు రహదారిలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో సంరక్షణ పొందుతున్న ఆ బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సీఐ శ్రీనివాసులు మరో ముందడుగు వేశారు. ఆశ్రమం నుండి బాలికలను స్వయంగా తీసుకెళ్లి స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో చేర్పించారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మలను కలిసిన సీఐ శ్రీనివాసులు, అనాథ బాలికలను ఆమెకు అప్పగించారు. వారి చదువు, వసతి, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పిల్లలకు మంచి విద్య అందితేనే వారి జీవితాలు బాగుపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. "అనాథ పిల్లల సంక్షేమం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పోలీసు శాఖ తరఫున వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం. ఈ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలనికోరుకుంటున్నాను" అని సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగాపే ఆశ్రమం నిర్వాహకుడు ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ న్యూస్.. ఈ వివరాలు చెక్ చేస్కోండి తప్పులుంటే సమస్యలే..



ఈపీఎఫ్ఓలో ఖాతాదారులుగా ఉన్నారా.. అయితే మీకో అలర్ట్. కేవైసీ వివరాలు అనేది ఎప్పుడూ కరెక్ట్‌గా ఉండేలా చూసుకోవాలి. లేకపోతే పీఎఫ్ సేవలు పొందటంలో మీకు ఇబ్బందులు ఎదురుకావొచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు. అదెలా అంటే..ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ అకౌంట్లో ఎప్పుడూ వివరాలు సరి చూసుకుంటూ ఉండాలి. కేవైసీ వివరాలు కరెక్ట్‌గా ఉన్నాయా..? లేదా? అనేది చెక్ చేసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ వివరాల్లో తప్పులు లేకుండా చేసుకోవాలి. ఒకవేళ తప్పుడు వివరాలు ఉంటే ఈపీఎఫ్ఓ క్లెయిమ్స్, బదిలీలు, కేవైసీ వెరిఫికేషన్ ప్రక్రియ వంటి సేవల్లో అంతరాయం కలగొచ్చు. ఈపీఎఫ్ఓ సేవలు సజావుగా పొందేందుకు యూఏఎన్ పోర్టల్‌లో కేవైసీ వివరాలు అప్డేట్‌గా ఉంచుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలను లింక్ చేసుకోవాలి. దీంతో పీఎఫ్ విత్ డ్రా, అకౌంట్ ట్రాన్స్‌ఫర్, పెన్షన్ వంటి సేవలు ఆన్‌లైన్‌లో సులువుగా పొందవచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు.

**కేవైసీ వివరాలు చూసుకోండి..**

ఉద్యోగాలు మారాలనుకునేవారు, పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేయాలనుకునేవారు ఖచ్చితంగా కేవైసీ రికార్డులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు వంటి వివరాలను ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో అనుసంధానించాలి. ఆన్‌లైన్‌లో ఈపీఎఫ్ఓ సేవలు పొందాలంటే వీటిని లింక్ చేసుకోవడం అనేది తప్పనిసరి. లేకపోతే మీరు ఎలాంటి సర్వీసులు పొందలేరు.

# గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ మహిళల వసతిగృహం ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్,జూన్23.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి ఈరోజు గుంతకల్లు పట్టణం నందు కన్యాక పరమేశ్వరి డిగ్రీ ప్రభుత్వం మహిళల వసతి గృహని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు గుంతకల్లు నియోజకవర్గం జనసేన అధ్యక్షులు వాసగిరి మణికంఠ ముందుగా ఎమ్మెల్యే కు కళాశాల ప్రిన్సిపల్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే గారు కన్యక పరమేశ్వరి బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున మన గుంతకల్లు నియోజకవర్గం పి యం ఉషా నిధుల కింద 600.00 లక్షల రూపాయలతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించడం జరిగినది అలాగే బాలికలకు కూటమి ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పిస్తున్నారు కావున బాలికలు కూడా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అలాగే బాలికల వసతి గృహ వార్డెన్ కు. తెలియజేయడమేమనగా నిరుపేద కుటుంబానికి చెందిన బాలికలు చాలా మంది మన వసతి గృహంలో ఉండి చదువుకుంటారు కావున వాళ్లకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని మీకు తెలియజేస్తున్నాను బాలికలో కూడా మీకు మంచి పోస్ట్ కావాలని అందిస్తారు అలాగే మీరు మంచి చదువు చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని మీకు తెలియజేస్తున్నాను అలాగే బాలికలు మాట్లాడుతూ ఎమ్మెల్యే సార్ కు మా కళాశాలకు వచ్చినప్పుడు అమ్మాయిలను మీకు ఈ కాలేజీకి ఏం కావాలని అడగడంతో అమ్మాయిలందరూ సార్ మాకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని సార్ కు తెలియజేయడంతో ఎమ్మెల్యే సార్ వెంటనే స్పందించి మాకు బాలికల వసతి గృహం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకవర్గం చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**బ్యాంకును అధికారులు స్వాధీనం చేసుకోవాలి**

**చల్లని తీర్మానాలతో ఖాతాదారులను మోసం చేస్తున్నారని ఆరోపణలు**

**గుత్తి,జూన్23.అక్షర టైమ్స్:-** గుత్తి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ది కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఖాతాదారుడు సయ్యద్ షేక్షావలి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌కు సంబంధించి 21-06-2026న జరిగిన మహాజన సభలో తాను అడిగిన పలు ప్రశ్నలకు పాలకవర్గం సరైన సమాధానాలు ఇవ్వకుండా వెళ్లిపోయిందని ఆరోపించారు. బ్యాంకు పాలకవర్గంలో 10 సంవత్సరాలకు మించి కొనసాగుతున్న సభ్యుల విషయంలో ఆర్బీఐ బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 10-ఎ(2) కింద నిబంధనలు జారీ చేసిందని, ఈ నిబంధనలు 01-08-2025 నుంచి అమల్లోకి వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా పాలకవర్గం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు అయిన డీసీవో, డీఎల్‌సీవోలు బ్యాంకును స్వాధీనం చేసుకొని చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పాలకవర్గానికి మద్దతు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో పాలకవర్గం ఇష్టానుసారంగా తీర్మానాలు చేస్తూ ఖాతాదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గతంలో బ్యాంకు అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ జిలాన్ తన సొంత కుమారుడు ఎస్. ఖాజా మైనుద్దీన్‌ను బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా ప్రొఫెషనల్ డైరెక్టర్‌గా నియమించారని సయ్యద్ షేక్షావలి ఆరోపించారు. దీనిపై తాను ఆర్బీఐ, డీసీవో, డీఎల్‌సీవో అధికారులకు ఫిర్యాదు చేయగా అతనిని ప్రొఫెషనల్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారని తెలిపారు.



అదేవిధంగా ప్రొఫెషనల్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో తీసుకున్న వేతనాలపై ఫిర్యాదు చేయగా రూ.78,000 రికవరీ చేశారని, అయితే వడ్డీ మాత్రం వసూలు చేయలేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగాయని అధికారులు గతంలో నోటీసులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా నిబంధనలకు విరుద్ధంగా మళ్లీ తీర్మానాలు చేసి అదే వ్యక్తులను పదవుల్లో కొనసాగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగుల నియామకాల విషయంలో కూడా నిబంధనలు పాటించలేదని, పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించకుండా నియామకాలు చేశారని ఆరోపించారు. కో-ఆపరేటివ్ సొసైటీ చట్టం ప్రకారం పారదర్శకంగా నియామకాలు జరగాలని ఆయన అన్నారు. ఆర్బీఐ, సీసీఆర్‌సీఎస్, డీసీవో, డీఎల్‌సీవో అధికారులు వెంటనే స్పందించి బ్యాంకు పాలకవర్గంపై విచారణ జరిపి, అక్రమాలు ఉన్నట్లయితే చర్యలు తీసుకోవాలని, ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడాలని సయ్యద్ షేక్షావలి కోరారు.

# మన దేశంలోని బిలియనీర్లు తమ డబ్బును ఎక్కడ దాచుకుంటున్నారు? సంపన్నుల 'పెట్టుబడి రహస్యం' ఇదీ!




భారతదేశంలో రూ. 10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద ఉన్న బిలియనీర్ కుటుంబాల పెట్టుబడి శైలి గత రెండేళ్లుగా ఒక వినూత్న మార్పుకు లోనైంది. సాధారణ ప్రజలు ఆశ్రయించే మ్యూచువల్ ఫండ్స్ లేదా సిప్ విధానాలను పక్కన పెట్టి, వారు ఇప్పుడు 'ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్' వైపు పరుగులు తీస్తున్నారు. సెబీ నిబంధనల పరిమితులు లేని ఈ ఫండ్లు.. దేశీయంగా వేగంగా ఎదుగుతున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలలో పెట్టుబడులు పెడుతూ ఊహించని రీతిలో సంపదను సృష్టిస్తున్నాయి. ఆ రహస్యాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. రిస్క్ ఎక్కువగా ఉన్నా.. రిటర్న్స్ అంతకంటే భారీగా వచ్చే రంగాన్ని దేశంలోని అపర కుబేరులు ముందే పసిగట్టారు. రక్షణ రంగ విడిభాగాలు, స్పెషాలిటీ కెమికల్స్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఏటా 25% నుండి 40% ఆదాయ వృద్ధిని నమోదు చేస్తున్న చిన్న కంపెనీలే బిలియనీర్ల ప్రధాన లక్ష్యంగా మారాయి. ప్రపంచ మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పటికీ, దేశీయ డిమాండ్‌పై నడిచే ఈ ఎమర్జింగ్ కంపెనీలు ఎలా దూసుకుపోతున్నాయో, సాధారణ పెట్టుబడిదారులు వీరి నుండి నేర్చుకోవాల్సిన ఆర్థిక పాఠాలు ఏంటో ఇప్పుడు వివరంగా చూద్దాం.. మ్యూచువల్ ఫండ్లకు ఉన్న 'స్పీడ్-బ్రేకర్' ఏంటి? భారతదేశంలో సాధారణ ఇన్వెస్టర్లకు మ్యూచువల్ ఫండ్లు ఒక గొప్ప వేదికగా నిలిచాయి. అయితే, సెబీ నిబంధనల ప్రకారం, ఏ మ్యూచువల్ ఫండ్ మేనేజర్ కూడా తన ఫండ్ పరిధిలోని పెద్ద మొత్తాన్ని (ఉదాహరణకు 20%) ఒకే కంపెనీలో పెట్టుబడి పెట్టకూడదు. నష్టభయాన్ని తగ్గించడానికి ఈ నిబంధన తెచ్చినప్పటికీ, అపారమైన వృద్ధి సామర్థ్యం ఉన్న రూ. 200 కోట్ల చిన్న మార్కెట్ క్యాప్ కంపెనీలలో మ్యూచువల్ ఫండ్లు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టలేవు. ఈ నిబంధనే పెద్ద పెట్టుబడిదారులకు ఒక స్పీడ్ బ్రేకర్ లాగా మారి, మార్కెట్ పూర్తి ఊపును అందుకోకుండా నియంత్రిస్తుంది. (ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్) అంటే ఏమిటి? మ్యూచువల్ ఫండ్స్ కంటే భిన్నంగా పనిచేస్తాయి. ముఖ్యంగా కేటగిరీమరియు కేటగిరీ III AIఖీలలో ఫండ్ మేనేజర్లకు కొన్ని ఎంపిక చేసిన కంపెనీలపై లోతైన పరిశోధన చేసి, వాటిలో పెద్ద మొత్తంలో డబ్బును ఇన్వెస్ట్ చేసే పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పెట్టుబడి పరిమితి: ఈ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి కనీసం రూ. 1 కోటి అవసరం. అందువల్ల సాధారణ రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో నేరుగా భాగస్వాములు కాలేరు. ఇది కేవలం అధిక రిస్క్ తీసుకునే సామర్థ్యం, దీర్ఘకాలిక దృక్పథం ఉన్న బిలియనీర్ల కోసం మాత్రమే ఉద్దేశించబడింది. ఎవరి దృష్టి పడని లాభాల గనులు భారతదేశంలో దీూజు ూవీజు, చీూజు ఎమర్జ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో 5,000 కంటే ఎక్కువ చిన్న కంపెనీలు నమోదై ఉన్నాయి. వీటిలో రక్షణ రంగానికి విడిభాగాలను తయారు చేసే కంపెనీలు, స్పెషాలిటీ కెమికల్స్, డొమెస్టిక్ లాజిస్టిక్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని కంపెనీలు ఉన్నాయి. ఈ సంస్థలు ఏటా 25% నుండి 40% వరకు ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ బలమైన ఆర్థిక స్థితిలో ఉన్నాయి. పెద్ద మ్యూచువల్ ఫండ్స్ సులభంగా చేరలేని ఈ రంగాలలోనేఖీలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. సంక్షోభంలోనూ నిలబడ్డ 'ూవీజు'ల సత్తా! ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రధాన సూచీలను దెబ్బతీసినప్పుడు కూడా.. పూర్తిగా దేశీయ మార్కెట్‌పై ఆధారపడే భారతదేశపు ూవీజు కంపెనీలు ఆ ప్రభావానికి లోనుకావు. విస్తృత సూచీల కంటే ఇవి మెరుగైన పనితీరును కనబరుస్తాయి. భారతదేశపు అసలైన వృద్ధి చోదకశక్తి కేవలం నిఫ్టీ 50 కంపెనీలలోనే కాకుండా, ?500 కోట్ల నుండి ?2000 కోట్ల మార్కెట్ క్యాప్ ఉన్న వర్ధమాన కంపెనీలలోనే ఉందని బిలియనీర్లు గట్టిగా నమ్ముతున్నారు. సాధారణ పెట్టుబడిదారులు దీని నుండి ఏమి నేర్చుకోవచ్చు? భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారుతున్న, కానీ చాలా మంది దృష్టికి రాని దేశీయ చిన్న కంపెనీలలోనే అసలైన సంపద సృష్టి (ఔముశ్రీస్త్ర జతీమ్మీఅశీఅ) దాగి ఉంది. రాబోయే దశాబ్దంలో మీరు కూడా గణనీయమైన సంపదను నిర్మించుకోవాలనుకుంటే, కేవలం పెద్ద కంపెనీలవైపే కాకుండా, వృద్ధి సంభావ్యత ఎక్కువగా ఉన్న రంగాలపై దృష్టి సారించడం ముఖ్యం. బిలియనీర్లు అనుసరిస్తున్న ఈ స్మార్ట్ రూట్ సాధారణ ఇన్వెస్టర్లకు కూడా స్టాక్ మార్కెట్ ద్వారా అందుబాటులోనే ఉంది. బిలియనీర్ల పెట్టుబడి వ్యూహం మనకు నేర్పే పాఠం ఒక్కటే.. ఎక్కడైతే పరిశోధన లోతుగా ఉండి, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందో అక్కడ పెట్టుబడి పెట్టడమే అసలైన విజయం. స్మార్ట్ ఇన్వెస్టింగ్ ద్వారానే దీర్ఘకాలంలో స్థిరమైన సంపద సాధ్యమవుతుంది. ఈ వ్యాసంలో అందించిన సమాచారం కేవలం మార్కెట్ పోకడల అవగాహన కోసం మాత్రమే. ఇది ఎలాంటి ప్రత్యక్ష పెట్టుబడి సలహా లేదా సిఫార్సు కాదు. స్టాక్ మార్కెట్ మరియుఖీలలో పెట్టుబడులు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయి.

# పెట్రోల్, డీజిల్ ధరలపై బిగ్ రిలీఫ్.. పెరుగుదలకు బ్రేక్ లేటెస్ట్ ధరలు ఇలా..

పెట్రోల్, డీజిల్ ధరలపై వాహనదారులకు బిగ్ రిలీఫ్ లభించింది. బుధవారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. వారం రోజుల్లో ఇంధన ధరలు రెండుసార్లు పెరిగాయి. మంగళవారం కూడా పెరగ్గా.. బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో ధరల పెంపు నుంచి కాస్త ఊరట లభించిందని చెప్పవచ్చు. వారం రోజుల్లో రెండుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులతో పాటు సామాన్యులపై ప్రభావితం చూపిస్తున్నాయి. దీంతో ఇంధన ధరలు మరింత పెరగుతాయనే వార్తల క్రమంలో బుధవారం కాస్త ఉపశమనం లభించింది. ఇవాళ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం లీటర్ పెట్రోల్‌పై 86 పైసలు, డీజిల్‌పై 83 పైసలు పెరగ్గా.. బుధవారం కాస్త శాంతించాయి. దేశవ్యాప్తంగా కొత్త ధరలను చమురు కంపెనీలు ప్రకటించాయి. ఉదయం 6 గంటలకు కంపెనీలు తాజా ధరలను విడుదల చేస్తూ ఉంటాయి. లేటెస్ట్ ధరల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. దీంతో ధరలు స్థిరంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**వివిధ నగరాల్లో ధరలు ఇలా..**

ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.64 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రేటు రూ.91.58 వద్ద ఉంది.

ఇక హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.111.88 వద్ద ఉండగా.. డీజిల్ రూ.99.95 పలుకుతోంది.

ఇక చెన్నైలో లీటర్ పెట్రోల్ రూ.104.46, డీజిల్ రూ.96.11 వద్ద ఉంది.


బెంగళూరులో లీటర్ పెట్రోల్ రూ.107.12 వద్ద ఉండగా.. డీజిల్ రూ.95.04 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో పెట్రోల్ రూ.107.59, డీజిల్ రూ.94.08గా ఉంది.

కోల్ కత్తాలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.70 వద్ద ఉండగా.. డీజిల్ రూ.96.07 వద్ద కొనసాగుతోంది.

గురుగ్రామ్‌లో లీటర్ పెట్రోల్ రూ.99.29 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రూ.91.80 వద్ద ఉంది.

నోయిడాలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.91 వద్ద ఉండగా.. డీజిల్ రూ.92.91గా కొనసాగుతోంది




**వారం రోజుల్లో రెండుసార్లు..**

వారం రోజుల్లో ఏకంగా రెండుసార్లు ధరలు పెరగడంతో సామాన్యుల జేబుపై భారం పడుతోంది. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయి. అలాగే వాహనదారులు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అయితే మీరు కూడా పెట్రోల్, డీజిల్ ధరలను సులువుగా ప్రతీ రోజు చెక్ చేసుకోవచ్చు. ఇండియన్ ఆయిల్ కస్టమర్లు ==ూ సిటీ కోడ్ టైప్ చేసి 9224992249 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. ఇక బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కస్టమర్లు ==ూ అని టైప్ చేసి 9223112222 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. కాగా వారం రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌పై రూ.4 మేర పెరిగాయి. ఈ నెల 15వ తేదీన లీటర్‌పై రూ.3 మేర పెంచగా.. మే 19వ తేదీన 90 పైసలు పెంచాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగుతుండగా.. కొంతకాలంగా చమురు కంపెనీలు ధరలను స్థిరంగా ఉంచాయి. దీని వల్ల కంపెనీలకు నష్టం వాటిల్లుతోంది. దీంతో నష్టాల నుంచి తప్పించుకునేందుకు వారంలో రెండుసార్లు ధరలను పెంచాయి.